Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...

11వ వార్షికోత్సవం 2016 - 2026

మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శుక్రవారం 28/08/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## భూగర్భ గనుల శాఖ ఏడీ జయరాజు నివాసాల్లో ఏసీబీ సోదాలు

(2లో)



# నేపాల్ వరద విధ్వంసం





### ⏭359కి చేరిన మృతుల సంఖ్య
### ⏭288 మంది భారతీయులు గల్లంతు

**టీ మీడియా, ఆగస్టు 27, ఢిల్లీ బ్యూరో :**

నేపాల్‌లో ఆకస్మిక వరదల్లో మృతిచెందిన వారి సంఖ్య గంటగంటకూ పెరుగుతోంది. మృతుల సంఖ్య 359 దాటినట్లు నేపాల్ పోలీసులు ప్రకటించారు. 910 మంది ఆచూకీ గల్లంతైంది. గల్లంతైన వారిలో 288 మంది భారత పర్యటకులు ఉన్నారు. ఉప్పెనలా వరద, బురద ముంచెత్తడంతో వేలాది ఇళ్లు, పలు వంతెనలు నామరూపాల్లేకుండా పోయాయి. అనేక చోట్ల భారీ ఎత్తున బురద మేట వేసింది. సమాచార వ్యవస్థ దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది.నేపాల్‌లో సంభవించిన భయానక వరదల ప్రభావం తీవ్రంగా కొనసాగుతోంది. ఈ విపత్తులో 288 మంది భారతీయులు గల్లంతైనట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) గురువారం వెల్లడించింది. వీరిలో జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు పర్యాటక బృందాలకు చెందిన వారు కూడా ఉన్నారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. '288 మంది భారతీయులతో ప్రస్తుతం సంబంధాలు లేవు. వీరిలో కైలాస మానస సరోవర్ యాత్రకు వెళ్లినవారితో పాటు పలు ప్రాంతాల్లో పనిచేస్తున్నవారు ఉన్నారు. 73 మంది భారతీయులు త్రిశూలి-1 జలవిద్యుత్ ప్రాజెక్టులో చేస్తున్నారు. తమిళనాడుకు చెందిన 37, 49 మందితో కూడిన రెండు బృందాలు, బంగాల్? చెందిన 32 మంది, కేరళకు చెందిన 33 మంది సహా పలువురి ఆచూకీ లేదు. వీరి ప్రస్తుత పరిస్థితిపై మరింత సమాచారం తెలుసుకునేందుకు కాఠ్‌మాండూలోని భారత రాయబార కార్యాలయం ప్రాజెక్టు అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది. అలాగే టిబెట్‌లోని 200 మంది భారతీయులు సాయం కోరారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. కష్టకాలంలో (మిగతా 2లో)

# మీరాలం చెరువులో వాటర్ స్పోర్ట్స్!



### ⏭ అభివృద్ధి పనులను తనిఖీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

**టి మీడియా, ఆగస్టు 27, హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్ పాతబస్తీలోని మీరాలం చెరువును అద్భుతమైన పర్యాటక, వినోద కేంద్రంగా తీర్చిదిద్దాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. స్పష్టమైన కాలపరిమితి పెట్టుకొని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్స్?కు కూడా ప్లాన్ చేయాలన్న రేవంత్‌రెడ్డి, సమీపంలోని జూపార్కును కూడా అనుసంధానం చేయాలని సూచించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ అథారిటీ చేస్తున్న మీరాలం ట్యాంకు అభివృద్ధి పనులను సీఎం రేవంత్‌రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు.

ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి చారిత్రక ప్రాధాన్యం కలిగిన మీరాలం చెరువును ప్రకృతి, వినోదం, విశ్రాంతిని ఆస్వాదించేలా ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మీరాలం చెరువును రేవంత్ రెడ్డి అకస్మికంగా సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. మీరాలం ట్యాంక్ చుట్టూ జరుగుతున్న పనులు, చెరువుపై నిర్మిస్తున్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి పనులను ఆయన పరిశీలించారు.

మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనులు సాగుతున్నాయి. చెరువు పునరుజ్జీవనం, ఐలాండ్లు, ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళిక చేసి పనులు చేపట్టారు. అధికారులు ఫొటోల ద్వారా పనుల పురోగతిని సీఎంకు వివరించగా, వాటిని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. చెరువులోకి మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు నుంచి మూసీలోకి వరద నీరు సాఫీగా వెళ్లేలా నాలాలను విస్తరించాలని సూచించారు. చెరువు పునరుజ్జీవనంతో పాటు నీటి నాణ్యతను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

మీరాలం చెరువులో వాటర్ స్పోర్ట్స్ వాటర్ స్పోర్ట్స్ నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. సాంకేతిక, పర్యావరణ, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా బోటింగ్, జల క్రీడలు, అడ్వెంచర్ కార్యక్రమాలు నిర్వహించే అవకాశాలను పరిశీలించాలన్నారు. యువతతో పాటు కుటుంబంలోని అందరూ కలిసి గడిపే ఆకర్షణీయమైన వినోద కేంద్రంగా మీరాలం మారుతుందని (మిగతా 2లో)

# నేపాల్ వరదల్లో 23 మంది రాష్ట్రవాసులు



### ⏭హైదరాబాద్ యువతి మిస్సింగ్

**టి మీడియా, ఆగస్టు 27, హైదరాబాద్ బ్యూరో :**

నేపాల్‌లో వరదల బీభత్సంలో హైదరాబాద్‌కు చెందిన యువతి గల్లంతైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. హైదరాబాద్?లోని ఎల్బీనగర్ వాస్తు కాలనీకి చెందిన సుహాసిని రెడ్డి మానససరోవర్ యాత్రకు వెళ్లి అదృశ్యమయ్యారు. మంగళవారం రాత్రి నుంచి ఫోన్‌కు స్పందన లేకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

**తల్లిదండ్రుల కన్నీటి పర్యంతం**

ఆస్ట్రేలియాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్న సుహాసిని రెడ్డి ఈ నెల 19న హైదరాబాద్‌కు వచ్చారు. అనంతరం మానస సరోవర్ యాత్రకు వెళ్లేందుకు 3 నెలల క్రితమే తన ఆస్ట్రేలియా స్నేహితురాలితో కలిసి టికెట్లు బుక్ చేసుకున్నారు. సుహాసిని హైదరాబాద్ నుంచి నేపాల్ వెళ్లగా, ఆమె స్నేహితురాలు ఆస్ట్రేలియా నుంచి కాట్మండు చేరుకున్నారు. అక్కడ ఇద్దరూ కలుసుకున్నారు.

అనంతరం టూర్స్ అండ్ ట్రావెల్స్ ద్వారా మొత్తం 29 మంది యాత్రకు బయలుదేరినట్లు సుహాసిని కుటుంబసభ్యులు తెలిపారు. అయితే మంగళవారం రాత్రి 8 గంటల నుంచి సుహాసిని ఫోన్‌కు స్పందన లేదని వాపోయారు. కొద్దిసేపటికే నేపాల్‌లో వరదలు వచ్చినట్లు సమాచారం అందడంతో తమ ఆందోళన మరింత పెరిగిందని (మిగతా 2లో)

# రేషన్ డిపోల్లో "డిజిటల్ విప్లవం"

### ⏭బియ్యం వద్దు అనుకుంటే నగదు బదిలీ

**టీ మీడియా, ఆగస్టు 27, అమరావతి బ్యూరో :**

రేషన్ బియ్యం పంపిణీలో దశాబ్దాలుగా వేధిస్తోన్న అక్రమాలకు శాశ్వతంగా చరమగీతం పాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని ప్రవేశ పెట్టనుంది. ఇందులో భాగంగా రేషన్ డిపోల్లో సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీ విధానాన్ని అమలు చేసే అంశాన్ని పౌరసరఫరాల శాఖ సునిశితంగా పరిశీలిస్తోంది. గుజరాత్‌లో ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న ఈ విధానాన్ని, మన రాష్ట్రంలోనూ ప్రయోగాత్మకంగా అమలు చేయడానికి అధికారులు విశాఖపట్నం జిల్లాను ఎంపిక చేసినట్లు సమాచారం. దీనికి సంబంధించిన విధి విధానాలు త్వరలోనే అధికారికంగా వెలువడనున్నాయి.

**అక్రమాలకు బ్రేక్**

రేషన్ డిపోల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంలో సింహభాగం నల్లబజారుకు తరలిపోతోందనే విమర్శలు ఎప్పటికప్పుడు వస్తూనే ఉన్నాయి. అక్రమార్కులు ఆ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటిని పాలిష్



పట్టి విదేశాలకు సైతం స్మగ్లింగ్ చేస్తున్నారు. నిఘా వర్గాలు, యంత్రాంగం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఈ మాఫియాకు అడ్డుకట్ట పడటం లేదు. ఈ నేపథ్యంలోనే డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా అక్రమాలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

**విధానం ఎలా పనిచేస్తుందంటే?**

ఈ సరికొత్త విధానంలో కార్డుదారులకు ప్రత్యేక డిజిటల్ కూపన్లు జారీ చేస్తారు. లబ్ధిదారులు ఆ కూపన్లను డీలర్లకు అందజేసి తమ కోటా ప్రకారం బియ్యం పొందవచ్చు. ఒకవేళ ఏ నెలైనా రేషన్ బియ్యం తీసుకోవడం ఇష్టం లేకపోతే, ఆ కోటాను లబ్ధిదారులు (మిగతా 2లో)

# నేపాల్ వరద విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)
భారత్ నేపాల్‌కు అండగా నిలుస్తోంది' అని జైస్వాల్ తెలిపారు . అయితే ఆ తర్వాత తమిళనాడుకు చెందిన 21 మంది భారతీయులను సురక్షితంగా రక్షించినట్లు వెల్లడించారు. వీరిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

హెల్ప్?లైన్ నంబర్లు

భారతీయుల సమాచారం కోసం నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం అత్యవసర సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కాఠ్?మండూ రాయబార కార్యాలయానికి ం977 985 131 6807, ం977 970 910 7500, ం977 981 032 6117 నంబర్లలో వాట్సాప్ ద్వారా కూడా సంప్రదించవచ్చు. భారత్‌లో ఏర్పాటు చేసిన 24 గంటల ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ం91 11 2308 8718, ం91 11 2308 8719 నంబర్లలో సంప్రదించవచ్చు. వాట్సాప్ కాల్స్, సందేశాల కోసం ం91 9968291988 నంబర్‌ను వినియోగించవచ్చు. ఈ విపత్తులో భారతీయులతో పాటు పలువురు విదేశీయుల ఆచూకీ కూడా తెలియడం లేదు. ఆస్ట్రేలియాకు చెందిన కనీసం 34 మంది యాత్రికులు, ట్రెక్కర్లు గల్లంతైనట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ తెలిపారు. కాఠ్?మండూలో ఉన్న 55 మంది మలేషియా పౌరులతోనూ సంబంధాలు తెగిపోయినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ వెల్లడించింది. న్యూజిలాండ్‌కు చెందిన ఐదుగురు కూడా ప్రభావిత ప్రాంతంలో ఉన్నట్లు భావిస్తున్నామని, వారి పరిస్థితిపై స్పష్టత లేదని ఆ దేశ అధికారులు తెలిపారు.వరదల ధాటికి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రాథమిక నివేదికల ప్రకారం 35 వంతెనలు, 45 సస్పెన్షన్ వంతెనలు, 40 కిలోమీటర్ల మేర రోడ్లు ధ్వంసమయ్యాయి.

9 జలవిద్యుత్ ప్రాజెక్టులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఫలితంగా అనేక ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రాజధాని కాఠ్‌మాండూను ఇతర ప్రాంతాలతో కలిపే నాగ్‌దుంగా–ముగ్లింగ్ జాతీయ రహదారి సహా 9 జిల్లాల్లోని కీలక రోడ్లపై రాకపోకలను నిలిపివేశారు.

# రేషన్ డిపోల్లో "డిజిటల్ విప్లవం"

(మొదటి పేజీ తరువాయి)
వదులుకోవచ్చు. అలా వదులుకున్న బియ్యం విలువకు సమానమైన నిధులను సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీ ద్వారా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు జమ చేస్తారు. ఇది ఒక రకమైన ప్రత్యక్ష నగదు బదిలీ పథకం లాంటిదే. గుజరాత్‌లో ఈ విధానం అద్భుత ఫలితాలు ఇస్తుండటంతో, ఏపీ అధికారుల బృందం ఇటీవలే అక్కడ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది.

**తొలి దశలో 'కేంద్ర' కార్డులకే**

విశాఖ జిల్లాలో మొత్తం 5,28,863 రేషన్ కార్డులుండగా, వాటిలో జాతీయ ఆహార భద్రత చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) కింద 1,54,703 కార్డులున్నాయి. వారికి అవసరమయ్యే రేషన్ సరకులు కేంద్ర ప్రభుత్వమే సమకూరుస్తుంది. మిగిలిన కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనుంది. ఈ నేపథ్యంలో మొదటి విడతగా కేవలం ఎన్ఎఫ్ఎస్ఏ కార్డుదారులకే ఈ సీబీడీసీ విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ ప్రక్రియ ప్రయోగాత్మకంగా విజయవంతమైతే మిగలిన వారికి వర్తింపజేయనున్నారు. ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే యోచనలో ప్రభుత్వం ఉంది. ఉన్నతాధికారుల నుంచి తుది ఆదేశాలు రాగానే జిల్లాలో దీని అమలుకు చర్యలు తీసుకోనున్నారు. ఈ విధానం వల్ల ప్రభుత్వానికి రవాణా, నిల్వ ఖర్చులు భారీగా తగ్గే అవకాశం ఉంది.

అయితే, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఈ డిజిటల్ విధానంపై అవగాహన కల్పించడం, రేషన్ డీలర్ల కమిషన్ల సర్దుబాటు వంటి సవాళ్లు ఉన్నాయి. విశాఖ జిల్లాలో ఈ ప్రక్రియ విజయవంతమైతే, తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మిగిలిన అన్ని కార్డులకు దీనిని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. తుది విధివిధానాలు ఖరారైన వెంటనే క్షేత్రస్థాయిలో ఈ ప్రాజెక్టు పట్టాలెక్కనుంది.

# భూగర్భ గనుల శాఖ ఏడీ జయరాజు నివాసాల్లో ఏసీబీ సోదాలు



## ● ఆస్తులపై అధికారుల ఆరా

**టీ మీడియా,ఆగస్ట్27, జయశంకర్ భూపాలపల్లి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూగర్భ గనుల శాఖ ఏడీ జయరాజుకు సంబంధించిన నివాసాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. బోడుప్పల్ ఈస్ట్ హనుమాన్ ?నగర్‌లోని మైనింగ్ ఏడీ జయరాజు నివాసంపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల బృందం సోదాలు నిర్వహిస్తోంది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. ప్రస్తుతం జయరాజు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మైనింగ్ ఏడీగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. హైదరాబాద్ ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సాయి మనోహర్, వరంగల్ రేంజ్? ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో అధికారులు ఈ సోదాలు నిర్వహిస్తున్నారు.

**5 ఎకరాల వ్యవసాయ భూమి**

జయరాజుకు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలు సహా మొత్తం 8 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు జరుగుతున్నట్లు సమాచారం. ఆస్తులకు సంబంధించిన పత్రాలు, బ్యాంకు లావాదేవీలు తదితర వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. సోదాల్లో ఇప్పటి వరకు ఓ 2 అంతస్తుల భవనం, రెండు కార్లు, రూ.1.50 లక్షల నగదు, 2 ద్విచక్ర వాహనాలు, జనగామ జిల్లాలో 5 ఎకరాల వ్యవసాయ భూమి, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పోస్టల్ డిపాజిట్లు గుర్తించినట్లు సమాచారం. అయితే సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి.

సోదాలు పూర్తైన అనంతరం ఆస్తుల విలువ, స్వాధీనం చేసుకున్న పత్రాలు, ఇతర వివరాలపై ఏసీబీ అధికారులు అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలతో ఏసీబీ రైడ్? చేస్తున్నట్లు సమాచారం. భూపాలపల్లి, సూర్యాపేట, తాండూరు, హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలు సహా 8 చోట్ల ఏసీబీ తనిఖీలు చేస్తోంది.

**ఊహకందని అక్రమ సంపాదన**

అధికారాన్ని అవకాశంగా మార్చుకుని అక్రమంగా సంపాదించిన ప్రభుత్వ ఉద్యోగులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఇటీవల విరివిగా దాడులు చేస్తోంది. ఈ జాబితాలోనే డీఎస్పీ భీంరెడ్డి, టీజీ రెడ్‌కో డివిజనల్ ఇంజినీర్ ముత్యం వెంకటరమణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి రావు, ఆర్ ?అండ్ ?బీ ఈఎన్సీ మోహన్ నాయక్, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బాచు రవీందర్, హైదరాబాద్ జలమండలి జనరల్ మేనేజర్ సగ్గం అనంత లక్ష్మికుమార్ వంటి అధికారులు రూ.వందల కోట్ల అవినీతికి పాల్పడి ఏసీబీ వలకు చిక్కారు. వీరి దగ్గర తవ్వే కొద్దీ రూ.వందల కోట్లు బయటపడటం ఇటీవలి కాలంలో అందరినీ ఆశ్చర్యపరిచింది.

# సి పి ఐ అధ్వర్యంలో ఐ.టి.డి.ఎ.ఎదుట ధర్నా




**టీ.మీడియా,ఆగస్టు27,చింతూరు:**
సి పి ఐ ఆధ్వర్యంలో గురువారం చింతూరులోని ఐటీ డిఏ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఐటిడిపిఓ శుభమ్ నొక్వాల్ కు మెమోరాండం సమర్పించారు. ఆ మెమోరాండంలోపోలవరం ప్రాజెక్టు పేరుతో విలీనం చేసుకున్న నాలుగు మండలాల అనేక సమస్యలు నెలకొన్నాయని,.విలీన మండలం అని పేర్కొన్న యటపాక మండలంలో పరిహారం ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి కలగడం లేదని . కేంద్ర పెద్దలు మాత్రం ప్రాజెక్టు 45ం కాంటూరు వరకు కట్టడానికి నిధులిస్తాం కాని పరిహారం 41ం కాంటూరు వరకే ఇస్తానని పార్లమెంటులో చెప్పడం నిజంగా బాధాకరమని , అలాంటప్పుడు యటపాక మండలం పరిస్థితిఎంటని ప్రశ్నించారు, రెండు సంవత్సరాల క్రితం పంట నష్టం ముంపు భూములకు గ్రామసభలు పెట్టి నోటిఫికేషన్ ఇచ్చారు. కాని ఇంత వరకు పరిహారం ఇవ్వలేదు. నోటిఫికేషన్ ఇచ్చిన భూముల్లో మార్పులు చేయలేము అంటున్నారు. అందువలన మరణించిన రైతుల వారసులకు అన్నదాత సుఖీభవ రావడం లేదన్నారు . యూరియా ఇవ్వడం లేదని . ఎటపాక ముంపు రైతుల పరిస్థితి చావలేక బ్రతకలేక అన్నట్లుగా ఉందన్నారు .. భద్రాచలం అనుకొని ఉన్న ఐదు గ్రామ పంచాయతీలు చాలా ఇబ్బందికర పరిస్థితిలో ఉండి తెలంగాణలో కలపమన్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉందని . లక్ష్మీపురం, కన్నాపురం, పాలమడుగు, పట్టుచీర గ్రామాల్లోని పోడు వ్యవసాయం చేసుకున్న రైతులకు పట్టాలు లేవని పేర్కొన్నారు. అసైన్డ్, పోడు భూములకు కూడా పరిహారం ఇవ్వాలని .ఆన్లైన్ ద్వారా గతంలో వలె వారి వారసులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేసి ఆ భూములకు యూరియా, డీఏపీ ఎరువులు ఇవ్వాలి.డ్వాక్రా గ్రూప్ లలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న మహిళలను 60సంవత్సరాలు నిండగానే బ్యాంకులు డ్వాక్రా ఋణం ఇవ్వడం లేదని రాజకీయాలలో 80 సంవత్సరాలు వచ్చినా ప్రజాప్రతినిధులు గా ఉండే అర్హత ఉన్నప్పుడు 60 సంవత్సరం వచ్చిన మహిళలను వృద్ధులు అని ఋణం ఇవ్వకపోవడం సరైన విధానం కాదని .రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ, డివిజన్ కార్యదర్శి గుజ్జ మోహన్ రావు, డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, ఎటపాక సీపీఐ మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, కూనవరం మండల కార్యదర్శి లంబూ శ్రీనివాసరావు, వీఆర్ పురం మండల కర్నాటి ఏసు, డివిజన్ కార్యవర్గ సభ్యులు జుత్తుక సూర్యచంద్రరావు , చింతూరు సీపీఐ మండల కార్యదర్శి. తుర్రం మురళి, నాయకులు ఎస్కే రంజన్ తదితరులు పాల్గొన్నారు.

# మీరాలం చెరువులో వాటర్ స్పోర్ట్స్!

(మొదటి పేజీ తరువాయి)
అభిప్రాయపడ్డారు. చెరువు చుట్టూ ఫుడ్‌కోర్టులు, పచ్చని పార్కులు, విశ్రాంతి ప్రదేశాలు, కుటుంబ వినోద సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. చిన్నారుల కోసం ప్రత్యేక ఆటస్థలాలు, వినోద, కార్యకలాపాల కేంద్రాలను కూడా అభివృద్ధి చేయాలన్నారు. పాదచారులకు అనుకూలంగా వాకింగ్, పబ్లిక్ స్పేస్‌లను తీర్చిదిద్దడంతో పాటు రవాణ సదుపాయాలు మెరుగుపరచనున్నారన్నారు.

ఐలాండ్లను అభివృద్ధి చేయాలి

మీరాలం చెరువులో ఐలాండ్లను అభివృద్ధి చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పర్యాటకుల విశ్రాంతి కోసం ప్రకృతి సహజ సిద్ధమైన ప్రాంతాలను తీర్చిదిద్దడంతో పాటు టెంట్లు వేయాలని చెప్పారు. వెడ్డింగ్, ఈవెంట్ డెస్టినేషన్ల ఏర్పాటుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. పీపీపీ విధానంలో ప్రైవేట్ భాగస్వామ్యంతో నాణ్యమైన పర్యాటక, వినోద సదుపాయాలు అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మీరాలం ట్యాంకు సమీపంలోని నెహ్రూ జూలాజికల్ పార్కుతో అనుసంధానం చేయాలని రేవంత్‌రెడ్డి సూచించారు. జూ సందర్శన, ప్రకృతి, చెరువు అందాలు, కుటుంబ వినోదం అన్నీ ఒకే పర్యాటక అనుభవంగా అందించడమే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

# నేపాల్ వరదల్లో 23 మంది రాష్ట్రవాసులు

(మొదటి పేజీ తరువాయి)
చెప్పుకొచ్చారు. సుహాసిని ఆచూకీ కోసం కుటుంబసభ్యులు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లభించలేదు. తమ కుమార్తెను సురక్షితంగా గుర్తించాలని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఆమెను గుర్తించి సురక్షితంగా తీసుకురావాలని కోరుతున్నారు.

**23 మంది చిక్కుకున్నారు**

నేపాల్ వరదల పరిస్థితులపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. నేపాల్‌లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 23 మంది చిక్కుకున్నట్లు గుర్తించామని, నేపాల్‌లో చిక్కుకున్న రాష్ట్ర వాసుల వివరాలు విదేశాంగ శాఖకు పంపించామని తెలిపారు. కేంద్రం, నేపాల్‌లోని రాయబార కార్యాలయంతో సమన్వయం చేస్తున్నామని, దిల్లీ, హైదరాబాద్‌లో హెల్ప్‌లైన్, కో–ఆర్డినేషన్ సెంటర్లు ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు.

# హనుమకొండలో మాజీమంత్రి హరీశ్‌రావు అరెస్టు



## ● కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త వాతావరణం

**టి మీడియా, ఆగస్టు 2 7, హైదరాబాద్ బ్యూరో :**
మాజీ మంత్రి హరీశ్‌రావును హనుమకొండలో పోలీసులు అరెస్టు చేయడంతో కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో రోడ్డుపై భారీగా ట్రాఫిక్? స్తంభించింది. అంతకుముందు టీఎన్జీవోల ధర్నాలో పాల్గొని హరీశ్‌రావు మద్దతు తెలిపారు. దీంతో హరీశ్‌రావును అరెస్టు చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు ఈ క్రమంలోనే బీఆర్?ఎస్? కార్యకర్తలకు, పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. పోలీసులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్? జిల్లా బీఆర్?ఎస్? నేతలు దాస్యం వినయ్ భాస్కర్, ఎర్రబెల్లి దయాకర్? రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం



**టీ మీడియా ,ఆగస్టు 27 ,కూసుమంచి:**
కూసుమంచి మండలం లోక్య తండాలో గురువారం వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ వడిత్య వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల నాయకులు ముదిరెడ్డి కేశవరెడ్డి, ఇంటూరి పుల్లయ్య , మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి,ఉప సర్పంచ్ నీలా రాజ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీను నాయక్ , పాలక వర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు లోక్య నాయక్ యువజన నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# వన మహోతవం లో పాల్గొన్న డి టి వో, అర్ టి వో

**టీ మీడియా, ఆగస్టు 27 పెబ్బేరు**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ పరిధిలోని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మేఘా గాంధీ ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణ లో జిల్లా డి టి వో సురేష్ కుమార్ మొక్కలు నాటారు ఆయన మాట్లాడుతూ మన భవిష్యత్తు కు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలే మూలమని మొక్కలు మనకు ప్రాణ వాయువు నిస్థాయని ప్రకృతిని కాపాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం వి ఐ మేఘా గాంధీ ఏ ఎం వి ఐ సైదులు ఆఫీసు సిబ్బంది పాల్గోన్నారు.



# ఆగని 'సిండికేట్' మద్యం దందా..?

- మద్యం షాపుల్లో పనిచేసే వారే ఎక్సైజ్ అధికారులయ్యారా..?
- "ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి" అంటూ బెదిరింపు ధోరణా..?
- మళ్లీ రంగంలోకి 'మద్యం డాన్' వచ్చాడంటూ స్థానికంగా గుసగుసలు
- ఎక్సైజ్ శాఖ చేయాల్సిన పని ప్రైవేటు వ్యక్తులు ఎలా చేస్తారు..?




**టీ మీడియా,ఆగస్ట్27,సింగరేణి(కారేపల్లి):**
సింగరేణి మండలంలో మద్యం వ్యాపారం చుట్టూ వినిపిస్తున్న 'సిండికేట్' ఆరోపణలు మరోసారి కలకలం రేపుతున్నాయి.గ్రామాల్లో అనధికారికంగా మద్యం విక్రయిస్తున్నట్లు చెబుతున్న బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాల్సింది ఎక్సైజ్ శాఖ అయితే..మద్యం దుకాణాలతో సంబంధం ఉన్న కొందరు వ్యక్తులే వెళ్లి తనిఖీల తరహాలో వ్యవహరిస్తూ మద్యం సీసాలను తీసుకొస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.మద్యం షాపులో పనిచేసే వారే ఎక్సైజ్ అధికారులయ్యారా..? అనే ప్రశ్న ప్రస్తుతం స్థానికంగా వినిపిస్తోంది. బెల్ట్ షాపుల్లో అక్రమ విక్రయాలు జరుగుతుంటే చట్టప్రకారం తనిఖీలు చేసి,మద్యం స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేయాల్సింది సంబంధిత అధికారులేనని, ప్రైవేటు వ్యక్తులకు ఆ అధికారం ఎక్కడిదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**రేలకాయలపల్లి సమీపంలో ఏం జరిగింది..?**

ఇటీవల రేలకాయలపల్లి సమీపంలోని ఓ బెల్ట్ షాపులోకి మద్యం సిండికేట్‌తో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి,అక్కడున్న మద్యం బాటిళ్లను తీసుకెళ్లారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ ఘటన నిజమైతే వారు ఏ అధికారంతో అక్కడికి వెళ్లారు..? మద్యం సీసాలను స్వాధీనం చేసుకునే అధికారం వారికి ఎవరు ఇచ్చారు..? అనే ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది.వారిని ప్రశ్నించిన వారితో "ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి" అన్న ధోరణిలో మాట్లాడినట్లు కూడా స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ ఆరోపణలపై సంబంధిత శాఖ విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**నౌకరీనామాలు ఒకరి పేరుతో.. పనిచేసేది మరొకరా..?**

మద్యం దుకాణాల్లో పనిచేసే సిబ్బంది విషయంలోనూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారిక రికార్డులు,నౌకరీనామాల్లో ఒకరి పేర్లు ఉండగా,వాస్తవంగా దుకాణాల్లో కూర్చుని మద్యం విక్రయిస్తున్నది మరొకరనే ఆరోపణలు ఉన్నాయి.ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి షాపుల్లో పనిచేస్తున్న వ్యక్తులు,అధికారిక రికార్డులను పరిశీలిస్తే వాస్తవాలు బయటపడతాయని స్థానికులు అంటున్నారు.

**'మద్యం డాన్' మళ్లీ వచ్చాడా..?**

గతంలో మద్యం వ్యాపారంపై ప్రభావం చూపినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తి మళ్లీ తెరవెనుక చక్రం తిప్పుతున్నాడనే ప్రచారం కూడా స్థానికంగా సాగుతోంది."మళ్లీ మద్యం డాన్ వచ్చాడు.. ఎవరు ఏమీ చేయలేరు" అన్నట్లుగా కొందరు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు రావడం మరింత చర్చనీయాంశంగా మారింది.అసలు మండలంలో మద్యం దుకాణాల నిర్వహణ ఎవరి చేతుల్లో ఉంది..? బెల్ట్ షాపులపై ప్రైవేటు వ్యక్తులు దాడులు చేస్తున్నారనే ఆరోపణల్లో నిజమెంత..?స్వాధీనం చేసుకున్నట్లు చెబుతున్న మద్యం ఎక్కడికి వెళ్లింది..? ఈ వ్యవహారంపై ఎక్సైజ్ శాఖకు సమాచారం ఉందా..? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.అదే సమయంలో ఎక్సైజ్ అధికారుల తరహాలో ప్రైవేటు వ్యక్తులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలపైనా సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సింగరేణి మండలంలోని మద్యం దుకాణాలు,వాటిలో పనిచేస్తున్న సిబ్బంది,బెల్ట్ షాపుల వ్యవహారంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేస్తున్నారు.

## దంపతులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి



**టీ మీడియా, ఆగస్టు 27 ,కూసుమంచి:**
మండల కేంద్రం కూసుమంచి కి చెందిన మాజీ కో ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అహమ్మద్ అలీ కుమారుడు అర్షద్ అలీ ఆదివారం వివాహం జరగగా, గురువారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అహ్మద్ అలీ నివాసములో నూతన దంపతులను ఆశీర్వదించారు. నూతన దంపతుల దాంపత్య జీవితం, నిండు నూరేండ్లు సుఖ సంతోషాలు కలిగి ఉండాలి మంత్రి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ అలీ కుటుంబ సభ్యులు రంజాన్ అలీ. సాదిక్ అలీ, మీర్జా, అకీబు, అఫ్రోజ్ అలీ ,సర్పంచ్ కృష్ణవేణి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేఘున్న చేయూత



**టీ మీడియా, ఆగస్టు 27 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం లోని వై శాఖాపూర్ గ్రామంలో పెండెం చిన్న కురుమన్న మరణించిన విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకొని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్పందించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికీ దహన సంస్కారాల ఖర్చు నిమిత్తం 5000 వేల రూపాయలను గ్రామ సర్పంచ్ కె ఎన్ నిఖిత గోవిందు నాయుడు కాంగ్రెస్ పార్టీ శ్రేణల ద్వారా వారి కుటుంబానికి అందజేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కావలి గోవింద్ నాయుడు గ్రామ అధ్యక్షులు జక్కుల శ్రీనివాసులు ఉప సర్పంచ్ పెండెం తిరుపతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పరి కృష్ణయ్య డబ్బా వెంకటయ్య కేశవులు మన్నెం దులేన్న కురుమన్న బాలస్వామి సాయి సాయులు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ మార్కెట్ కు మూడు రోజులు సెలవు




**టి మీడియా, ఆగస్టు 27, ఖమ్మం :**
రక్షాబంధన్, వారంతపు సెలవుల సందర్భంగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్కు వరుసగా మూడు రోజులు సెలవు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ కమిటీ తెలిపింది.రేపు శుక్రవారం రాఖీ పండుగ, 29 శనివారం, 30 ఆదివారం రోజుల్లో మార్కెట్ బంద్ ఉంటుందన్నారు. తిరిగి 31వ తేదీ సోమవారం నుంచి లావాదేవీలు యథావిధిగా జరుగుతాయని, రైతులు, వ్యాపారులు గమనించాలని కోరారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**టీ మీడియా ,ఆగస్టు 27 ,కూసుమంచి:**
స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ గురువారం మండలంలోనీ జుజ్జులరావుపేటగ్రామంలో జరిగిందిఈ కార్డులను గ్రామ సర్పంచ్ సతీష్ ( సలీం ) వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్డుల పంపిణీతో ప్రజలకు మరింత ప్రయోజనాలు పారదర్శకంగా వేగవంతంగా చేరుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాట్ల సతీష్ ( సలీం ) ఉపసర్పంచి మార్గం గంగ భవాని, వార్డు సభ్యులు పడిశాల వినయ్, గ్రామ మాజీ సర్పంచ్ గోపి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలకొండ పున్నయ్య, నాయకులు జిల్లపల్లి ఉప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ వెరిఫికేషన్ ను బాధ్యతాయుతంగా చేపట్టాలి

**టీ మీడియా,ఆగస్టు 27 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో ఎస్ ఐ ఆర్ వెరిఫికేషన్ లో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఓటు–మన హక్కు కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో నిర్వహించిన ఎస్ఐఆర్ (ఎస్ ఐ ఆర్) వెరిఫికేషన్ ప్రక్రియను మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు
రైతు భవనం అంబేద్కర్ నగర్ కాలేజ్ రోడ్డు గ్రంథాలయం చెలిమిళ్ళ ఓల్డ్ గ్రామపంచాయతీ పార్కు స్కూల్ వార్డు సభల్లో బిఎల్ఓల వద్ద ఉన్న ఓటర్ల ముసాయిదా జాబితాలను చైర్మన్ పరిశీలించి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఓటరు కార్డుల్లో పేర్లు చిరునామా తప్పుల దిద్దుబాటు మరణించిన వారి పేర్ల తొలగింపు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి వార్డు సభల ద్వారా ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యంపై విస్తృత అవగాహన కల్పించాలి బిఎల్వో లు ఇంటింటికీ వెళ్లి సమగ్ర పరిశీలన జరపాలని ఒక్క అర్హుడి పేరు కూడా జాబితా నుంచి విడిపోకూడదని



ఆదేశించారు ప్రజలు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో సరిచూసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జములమ్మ తాటికొండ కృష్ణ భాగ్యలక్ష్మి శివ పట్టణ అధ్యక్షుడు కొంతం దయాకర్ రెడ్డి రాములు యాదవ్ దాసరి రాముడు అధికారులు బిఎల్వోలు వార్డు ప్రత్యేకాధికారులు వార్డు ప్రజలు పాల్గొన్నారు

# పరిశ్రమల అనుమతుల్లో జాప్యం ఉండొద్దు..

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**టి మీడియా, ఆగస్టు 27, ఖమ్మం:**
జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతుల మంజూరులో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి టీజీ ఐ-పాస్ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో కలిసి పరిశ్రమల స్థాపనకు సంబంధించిన దరఖాస్తులు, అనుమతుల మంజూరు, పారిశ్రామిక ప్రోత్సాహకాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను నిర్ణీత గడువు లోగా మంజూరు చేయాలని, అనుమతుల ప్రక్రియలో అనవసర జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గత సమావేశం నుంచి 28 కొత్త యూనిట్లు 64



రకాల అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోగా, వాటిలో 32 అనుమతులను నిర్ణీత సమయంలో మంజూరు చేసినట్లు తెలిపారు.

**రూ. 2.58 కోట్ల ప్రోత్సాహకాలకు ఆమోదం**

డీఐపీసీ సమావేశంలో మొత్తం 22 యూనిట్లకు వివిధ పారిశ్రామిక ప్రోత్సాహకాల క్రింద రూ. 2,58,18,743 మంజూరుకు ఆమోదం లభించింది.పెట్టుబడి సబ్సిడీ క్రింద ఎస్సీ కేటగిరీకి చెందిన 8 యూనిట్లకు రూ.1,83,27,581, ఎస్సీ కేటగిరీకి చెందిన 8 యూనిట్లకు రూ. 69,13,112, ఓసీ కేటగిరీకి చెందిన 2 యూనిట్లకు రూ. 2,72,232 ప్రోత్సాహకాలకు ఆమోదం తెలిపారు.వడ్డీ క్రింద ఎస్టీ కేటగిరీకి చెందిన 2 యూనిట్లకు రూ.1,21,509, పవర్ కాస్ట్ క్రింద ఓసీ కేటగిరీకి చెందిన 2 యూనిట్లకు రూ.1,84,309 ప్రోత్సాహకాలకు ఆమోదం లభించింది.పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను అర్హులైన పారిశ్రామికవేత్తలకు సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరిశ్రమల అనుమతుల ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ పారిశ్రామికవేత్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జీఎం ఇండస్ట్రీస్ ప్రవీణ్ కుమార్, ఎల్‌డీఎం రవి ప్రసాద్, ఆర్టీఓ శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముజాహిద్, ఇండస్ట్రీస్ ఏడి నకుల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లు తనిఖీ



**టి మీడియా, ఆగస్టు 27, బెల్లంపల్లి:**
నెన్నెల మండలం నందులపల్లిలో శ్రీ లక్ష్మీ శ్రీనివాస రైస్ మిల్లును పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తనిఖీ చేశారు. ప్రజావాణిలో నెన్నెల గ్రామస్తులు శ్రీ లక్ష్మీ శ్రీనివాస రైస్, నందులపల్లి మిల్లులో రూ. 4.79 కోట్ల అవినీతి జరిగిందని అవినీతిపరులపై కేసు నమోదు చేసి రికవరీ చేయాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు నేపథ్యంలో అధికారులు శ్రీ లక్ష్మీ శ్రీనివాస రైస్ మిల్లు తనిఖీ చేశారు. కలెక్టర్ రిపోర్ట్ సమర్పిస్తామని పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు. సదరు రైస్ మిల్లు ఎగవేత చేసిన వ్యక్తి నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడని సమాచారం

# ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు




**టి మీడియా, ఆగస్టు 27, కల్వకుర్తి,:**
నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణం మీదుగా వెళ్లే జాతీయ రహదారికి ఇరువైపులా నిర్మించిన ఫుట్‌పాత్‌లను సమీప వ్యాపారులు ఆక్రమించి తమ అవసరాలకు వినియోగించుకోవడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో మున్సిపల్ అధికారులు ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టారు. జాతీయ రహదారి నిర్మాణం పూర్తయి ఏళ్లు గడుస్తున్నా ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో వ్యాపారులు ఇష్టానుసారంగా బారికేడ్లు తొలగించి నిర్మాణాలు ఏర్పాటు చేసుకున్నారు. ఫలితంగా పాదచారులు రోడ్డుపైనే నడవాల్సి వస్తుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతోజిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ అధికారులు పలుమార్లు ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ స్పందన లేకపోవడంతో గురువారం పోలీసులు, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా జేసీబీ యంత్రంతో రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించారు. ఎన్నాళ్లకో ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు తొలగించడంతో పాదచారులకు మేలు జరగనుందని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేవరకొండ రోడ్డులోని వాసవి కమాన్ నుంచి మహబూబ్‌నగర్ మార్గంలోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల వరకు రహదారికి ఇరువైపులా ఉన్న అన్ని ఆక్రమణలను పూర్తిగా తొలగించి, ఫుట్‌పాత్‌లను పాదచారుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. దీంతో పట్టణానికి నూతన శోభ రావడంతో పాటు రోడ్డు ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత కానిస్టేబుల్ కోచింగ్



**టి మీడియా, ఆగస్టు 27, కొల్లాపూర్ రూరల్:**
పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వంద రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బుధవారం కొల్లాపూర్లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ను దృష్టిలో ఉంచుకుని కొల్లాపూర్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఈ ఉచిత కోచింగ్ అందించనున్నట్లు తెలిపారు.కొల్లాపూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో శిక్షణ నిర్వహిస్తామని పేర్కొన్నారు. శిక్షణకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ప్రారంభ తేదీతో పాటు ఇతర పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోలీస్ ఉద్యోగాలకు ఎంపికయ్యేలా కృషి చేయాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బోరెల్లి మహేష్, మానవపాడు నరసింహ, కర్ని శివ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు నాయక్, పసుపుల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో జోరుగా మంతనాలు





**▶▶| కొండా సురేఖను కాపాడుకునేందుకు తెరవెనక ప్రయత్నాలు!**

**టి మీడియా, ఆగస్టు 27, హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్ర కాంగ్రెస్‌లో తెరవెనక రాజకీయాలు ఊపందుకున్నాయి. కొండా సురేఖపై కఠిన చర్యలు తీసుకోకుండా చూడాలని ఆమె భర్త మురళీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే భట్టి విక్రమార్క బెంగళూరులో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలవడం కీలక పరిణామాలకు దారితీసింది. మంత్రి కొండా సురేఖను కాపాడేందుకే భట్టి విక్రమార్క ఖర్గేతో మధ్యవర్తిత్వం చేస్తున్నారన్న చర్చ పార్టీలో కొనసాగుతోంది.
రాష్ట్ర కాంగ్రెస్‌లో ఇటీవల చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు ఆ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరించారన్న అభియోగాలపై మంత్రి కొండా సురేఖ, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిని పదవుల నుంచి తప్పించాలని పీసీసీ క్రమశిక్షణ కమిటీ నివేదిక ఇచ్చింది. ఈ నేపథ్యంలో తెరవెనక రాజకీయాలు మొదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ప్రజాభవన్‌లో కొండా సురేఖ భర్త మురళి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిశారు. 40 నిమిషాల పాటు జరిగిన ఈ భేటీలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్?లోనే కొనసాగుతామన్న కొండా మురళి : పీసీసీ క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించినట్లు తెలుస్తోంది. కొండా సురేఖపై కఠిన చర్యలు తీసుకోకుండా చూడాలని మురళి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరినట్లు తెలిసింది. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కొండా మురళి తాము కాంగ్రెస్‌లోనే కొనసాగుతామన్నారు. తన కుమార్తె సుస్మిత ప్లాన్–ఏ అమలు చేసిందని, ప్లాన్–బీలో ఏం చేయబోతుందో తనకు తెలియదని వ్యాఖ్యానించారు.
భట్టితో సమావేశం అనంతరం బయటకు వచ్చిన మాజీ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. మాట్లాడేందుకు ఏమీ లేదని తెలిపారు. ఆ తర్వాత బయటకు వచ్చిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పలు అంశాలపై స్పందించారు. బిల్లుల కోసం భట్టి విక్రమార్కను కలిసేందుకు వచ్చానని చెప్పారు. తానెప్పుడూ ప్రభుత్వానికి, పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని రాజగోపాల్‌రెడ్డి స్పష్టంచేశారు.

కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ
భేటీల పరంపర ఇక్కడితో ఆగలేదు. బుధవారం సాయంత్రం బెంగళూరుకు వెళ్లిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశమయ్యారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం భట్టి విక్రమార్క, మల్లికార్జున ఖర్గేల మధ్య 20 నిమిషాలకు పైగా సమావేశం జరిగింది. తెలంగాణ రాజకీయ పరిణామాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ఒకవైపు కొండా మురళి భట్టి విక్రమార్కతో సమావేశం కావడం ఆ వెంటనే భట్టి విక్రమార్క బెంగళూరులో మల్లికార్జున ఖర్గేను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రివర్గం నుంచి తనను తప్పించడం ఖాయమని భావించిన కొండా సురేఖ తెరవెనక రాజకీయాలకు తెరతీసినట్లు కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. గతంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా పనిచేసిన దీపాదాస్ మున్షీ ఇందుకోసం పనిచేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను రంగంలోకి దించి మంత్రి కొండా సురేఖను కాపాడుకునే ప్రయత్నాలు ఊపందుకున్నాయన్న చర్చ కూడా పార్టీలో జరుగుతోంది. భట్టి విక్రమార్క, ఖర్గే ఏం చర్చించారనే అంశం కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది

# బాధ్యతాయుతంగా ఎస్ఐఆర్ వెరిఫికేషన్



**టీ మీడియా,ఆగస్టు 27 ,పెబ్బేరు :**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో ఎస్ ఐ ఆర్ వెరిఫికేషన్ లో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఓటు–మన హక్కు కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో నిర్వహించిన ఎస్ఐఆర్ (ఎస్ ఐ ఆర్) వెరిఫికేషన్ ప్రక్రియను మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రైతు భవనం అంబేద్కర్ నగర్ కాలేజ్ రోడ్డు గ్రంథాలయం చెలిమిళ్ళ ఓల్డ్ గ్రామపంచాయతీ పార్కు స్కూల్ వార్డు సభల్లో బిఎల్ఓల వద్ద ఉన్న ఓటర్ల ముసాయిదా జాబితాలను చైర్మన్ పరిశీలించి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఓటరు కార్డుల్లో పేర్ల చిరునామా తప్పుల దిద్దుబాటు మరణించిన వారి పేర్ల తొలగింపు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి వార్డు సభల ద్వారా ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యంపై విస్తృత అవగాహన కల్పించాలి బిఎల్వో లు ఇంటింటికీ వెళ్లి సమగ్ర పరిశీలన జరపాలని ఒక్క అర్హుడి పేరు కూడా జాబితా నుంచి విడిపోకూడదని ఆదేశించారు ప్రజలు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో సరిచూసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జములమ్మ తాటికొండ కృష్ణ భాగ్యలక్ష్మి శివ పట్టణ అధ్యక్షుడు కొంతం దయాకర్ రెడ్డి రాములు యాదవ్ దాసరి రాముడు అధికారులు బిఎల్వోలు వార్డు ప్రత్యేకాధికారులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా పెన్షన్స్ సేవలు

**▶▶| సీఎం పీఎఫ్ రీజనల్ కమిషనర్లు**




**టి మీడియా, ఆగస్టు 27, బెల్లంపల్లి:**
మందమరి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో సీఎంపిఎఫ్ సమీక్ష సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా సీఎం పిఎఫ్ రీజనల్ కమిషనర్లు (రీజన్–2) వై. భారత్ కుమార్,గోవర్ధన్ మాట్లాడారు. సింగరేణి ఉద్యోగులకు సీ.ఎం.పి.ఎఫ్ (జవీూఖీ) పెన్షన్ సేవలను ఎలాంటి జాప్యం లేకుండా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. సి–కేర్స్ పోర్టల్: సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ లావాదేవీలన్నీ సంపూర్ణంగా సి–కేర్స్ డిజిటల్ పోర్టల్ ద్వారానే నిర్వహిస్తుమన్నారు.ప్రయాస్' విధానం తో కొత్తగా పెన్షన్ క్లెయిమ్‌లను అత్యంత వేగంగా పూర్తి చేసేందుకు 'ప్రయాస్' అనే నూతన పద్ధతిని అమలులోకి తెచ్చారనీ తెలిపారు. జీరో పెండింగ్ : కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు క్లెయిమ్‌లన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ 'జీరో పెండింగ్' లక్ష్యాన్ని చేరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఏరియా లో ఉన్న సంక్షేమ అధికారులు వారి వారి గనులలో పెండింగ్ లో ఉన్న పిఎఫ్, పెన్షన్స్ క్లెయిమ్స్ త్వరగా క్లియర్ చేయాలని కోరామని తెలిపారు. సీఎం పిఎఫ్ రీజినల్ కమిషనర్ పెండింగ్ లో ఉన్న ప్రతి క్లైమ్ ను త్వరగా పరిశీలించి క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారనీ తెలిపారు. దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా కార్మికులు నేరుగా సేవలు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని, ఉద్యోగులెవరూ ఇబ్బంది పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భముగా సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్ వై. భరత్ కుమార్ ని మందమర్రి ఏరియా జీఎం రాధాకృష్ణ, అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో మందమర్రి ఏరియా డీజీఎం (పర్సనల్) అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, సీ.ఎం.పి.ఎఫ్ సిబ్బంది ఎస్ ఎస్ ఏ, అనిత, వరప్రసాద్, వెంకట్ రెడ్డి, వివిధ గనుల సంక్షేమ,సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# రైతుల్లేని అవగాహన సదస్సు



● ఖాళీ కుర్చీలతో 'ఎఫ్ఎఫ్ఎస్' ప్రచారం!

**టి మీడియా, ఆగస్టు 27, కొల్చారం:**
నూతన ఫర్టిలైజర్ వ్యవస్థ (ఎఫ్ఎఫ్ఎస్ యాప్)పై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం కొల్చారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు రైతుల్లేకుండా ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చింది. యాప్ వినియోగంపై అవగాహన లేక రైతులు ఇప్పటికే యూరియా బుకింగ్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో, అవగాహన సదస్సుకు రైతులను రప్పించడంలోనే అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తీసుకువచ్చిన ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవాల్సి ఉండగా, యాప్‌పై సరైన అవగాహన లేక అనేక మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైతులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు మండల వ్యవసాయ శాఖ గురువారం ఉదయం 10.30 గంటలకు కొల్చారం రైతు వేదికలో ప్రత్యేక సదస్సును ఏర్పాటు చేసింది.అయితే సదస్సు నిర్వహణపై రైతులకు ముందస్తు సమాచారం అందించడంలో అధికారులు విఫలమైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్ణీత సమయానికి రైతు వేదికకు ఒక్క రైతు కూడా హాజరుకాకపోవడంతో కుర్చీలన్నీ ఖాళీగా కనిపించాయి. సుమారు 11 గంటల వరకు రైతుల కోసం ఎదురుచూసినప్పటికీ పరిస్థితిలో మార్పు లేకపోయినట్లు తెలిసింది.

**నలుగురితోనే అవగాహన సదస్సా?**
వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన నలుగురు రైతులను రైతు వేదికలో కూర్చోబెట్టి వారికి యాప్‌పై అవగాహన కల్పించి సదస్సు నిర్వహించినట్లు చూపించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులకు విస్తృతంగా సమాచారం అందించి వారి సమస్యలను తెలుసుకోవాల్సిన అధికారులు, తూతూ మంత్రంగా కార్యక్రమాన్ని ముగించారంటూ పలువురు రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.యూరియా బుకింగ్‌లో రైతులు ఇబ్బందులు పడుతున్నా.. వారిని పిలిచి అవగాహన కల్పించాల్సిన సదస్సే ఖాళీ కుర్చీలతో సాగడం వ్యవసాయ శాఖ పనితీరుకు నిదర్శనమని విమర్శలు వస్తున్నాయి. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్వేతాకుమారి, తుక్కాపూర్ ఏఈఓ అమృత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభకు అధికారులు డుమ్మా



● ప్రాంగణంలో దర్శనమిచ్చిన ఖాళీ కుర్చీలు

**టి మీడియా, ఆగస్టు 27, బూర్గంపహాడ్:**
బూర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ గ్రామ పంచాయతీలో గురువారం ఉదయం నిర్వహించాల్సిన గ్రామ సభకు అధికారులు డుమ్మా కొట్టడంతో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. సర్ ప్రోగ్రామ్ లో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రజల సమక్షంలో చదివి వినిపించేందుకు ఉదయం 10.30 గంటలకు గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా నిర్ణీత సమయానికి సంబంధిత రెవెన్యూ, బూత్ స్థాయి (బీఎల్వో) అధికారులు హాజరు కాకపోవడంతో గ్రామ సభ సభా ప్రాంగణం వెలవెలబోయింది. ఓటర్ల జాబితాలో తమ పేర్ల వివరాలు సరిచూసుకునేందుకు గ్రామంలోని 18 వార్డులకు సంబంధించిన ప్రజలు చెప్పిన సమయానికి గ్రామ సభకు చేరుకున్నారు. అక్కడ గ్రామసభలో ఖాళీ కుర్చీలే దర్శనమివ్వడం, సంబంధిత రెవెన్యూ, బూత్ స్థాయి అధికారులు కనిపించకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ విషయంలో అధికార యంత్రాంగం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన తీరుపై స్థానికులు, ప్రజలు, పలు పార్టీల నాయకులు మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా సంబంధిత అధికారులు, బూత్ స్థాయి సిబ్బంది గ్రామసభకు ఎందుకు రాలేకపోయారు...ముందస్తు సమాచారం లేకుండా సభను రద్దు చేశారా... అనే విషయంపై మాత్రం ఎలాంటి స్పష్టత లేదు. ఈ సంఘటనపై ఉన్నతాధికారులు స్పందించి గ్రామసభలు తూతూమంత్రంగా కాకుండా పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలపై రియల్టర్ 'కన్ను"



పాఠశాల స్థలం నేటి దుస్థితి

● 12ఏళ్ల క్రితమే కూల్చి వేతలు
● నేటికి మున్సిపల్ రికార్డుల్లో పాఠశాల పేరునే

**టీ మీడియా,ఆగస్ట్27,ఖమ్మం:**
ఖమ్మం నగరంలోని త్రీటౌన్ పరిధిలో ఎంతో విలువైన స్థలంలో ఉన్న న్న ఆ... బాలికా ప్రభుత్వ పాఠశాల భవనాన్ని కూల్చివేసి 12/2 ఏళ్లు ఈ ఘటన అప్పట్లో తీవ్ర సంచలనం కలిగించింది ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, షోకాజ్ నోటీసులు జారీ చేయకుండానే పాఠశాల భవనాన్ని కూల్చివేయడంపై అప్పుడు విద్యార్థి సంఘాలు, పూర్వ విద్యార్థులు, ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసాయి. అటు తరువాత రాజకీయ జోక్యం తో వాటికి బ్రేక్ లు పడ్డాయి. కేసు 2014నుండి ఖమ్మం కోర్టు విచారణ లో ఉంది.పాఠశాలకు దానం చేసిన స్థలం, భవనం ఇప్పటికీ పాఠశాల పేరుతోనే మున్సిపల్ రికార్డుల్లో ఉన్నప్పటికీ, భవనాన్ని కూల్చివేయడం వెనుక రియల్టర్ ప్రయోజనాలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటువంటి వి ఈ టీమ్ కి పరి పాటీ అనే విమర్శలు ఉన్నాయి. సొసైటీ/ట్రస్ట్ ఆస్తులు టార్గెట్ గా ఈ దందా నేటికి సాగిస్తున్నారు.ఈ కేసులో ముద్దాయి గా ఉన్న వారు విదేశాల్లో ఉండటం అనుమానం కలిగిస్తుంది. ఈ వ్యవహారంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ఇతర శాఖల అధికారుల పాత్రపైనా అనుమానాలు ఉన్నయి.2021 నుండిమున్సిపల్ అస్థి పన్ను బకాయి ఉంది.

**పాఠశాల చరిత్ర**
ఖమ్మం పట్టణానికి చెందిన ఈగా రాములు కుమారుడు ఈగా హనుమంతరావు తనకు కుమారులు లేకపోవడంతో సుందరయ్య బాడీస్ రోడ్ నెం.2-3-185లో సుమారు 900 గజాల స్థలాన్ని ఆంధ్ర బాలికా పాఠశాల నిర్మాణం కోసం దానం చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఆ స్థలంలో పాఠశాల భవనాన్ని నిర్మించారు.అదే భవనానికి సంబంధించి నెం.2-3-180లో రెండో అంతస్తును హనుమంతరావు నిర్మించి, తన తల్లి లక్ష్మీకాంతమ్మ జ్ఞాపకార్థం పాఠశాలకు స్వాధీనం చేసినట్లు తెలుస్తోంది. పాఠశాల శాశ్వత అధ్యక్షుడిగా ఉన్న పర్సా శ్రీనివాసరావు తదితరుల సహకారంతో భవన నిర్మాణం పూర్తయింది.
1953లో పాఠశాల భవనం సరిపోకపోవడంతో అప్పటి రెవెన్యూ, అటవీశాఖ మంత్రి కొండా వెంకటరంగారెడ్డి సర్వే నెం.2-3-187లో కొత్త భవనానికి శంకుస్థాపన చేసినట్లు సమాచారం. భవన నిర్మాణానికి అవసరమైన టేకు కలపను మహబూబాబాద్ నుంచి మంత్రి ఇప్పించినట్లు పాత వివరాలు పేర్కొంటున్నాయి.1994లో ఆంధ్ర బాలికా పాఠశాలకు ఎయిడెడ్ పాఠశాలగా గుర్తింపు లభించింది. పాఠశాల నిర్వహణ, విద్యుత్, నీటి సరఫరా తదితర సదుపాయాలు పాఠశాల పేరుతోనే కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

**పాఠశాలపై తమకు ఎలాంటి హక్కు లేదని నోటరీ**
ఈగా హనుమంతరావు 30-3-1994న ఐదు రూపాయల స్టాంప్ పేపర్‌పై నోటరీ చేయించి, పాఠశాల భవనం, స్థలంపై తమకు ఎలాంటి సంబంధం లేదని, అది పూర్తిగా విద్యా సంస్థగా కొనసాగుతోందని అధికారులకు అందజేసినట్లు సమాచారం.భవనం గోడలు బీటలు వారడంతో శిథిలావస్థకు చేరిన సమయంలో మేనేజ్‌మెంట్ పిగ్రాంట్ నుంచి పాఠశాల అధ్యక్షుడు శ్రీనివాసరావు మరమ్మతులు చేయించినట్లు తెలుస్తోంది. మున్సిపల్ అధికారులు పన్ను మినహాయింపులు కూడా ఇచ్చినట్లు సమాచారం.

**భవనం కూల్చివేతపై అనేక ప్రశ్నలు**
నగరంలో శిథిలావస్థకు చేరిన అనేక పురాతన భవనాలు ఉన్నప్పటికీ, వాటిలో కొన్నింటికే షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఆంధ్ర బాలికా పాఠశాలకు మాత్రం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే భవనాన్ని కూల్చివేశారనే ఆరోపణలు ఉన్నాయి.
2014 మార్చి 15వ తేదీ ఉదయం సుమారు 10.15 గంటల సమయంలో పాఠశాల సిబ్బందికి ముందస్తు సమాచారం ఇవ్వకుండా భవనాన్ని కూల్చివేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ సమయంలో ప్రిన్సిపాల్ వారించినప్పటికీ పట్టించుకోకుండా కూల్చివేత కొనసాగించారని విమర్శలు ఉన్నాయి.
కూల్చివేత అనంతరం భవనంలో ఉన్న విలువైన కలప, ఇతర సామగ్రిని తరలించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఆ సామగ్రి ఎక్కడ ఉందనే విషయం కూడా స్పష్టంగా లేదని పాఠశాల వర్గాలు చెబుతున్నాయి.

**రియల్టర్‌పై ఆరోపణలు**
నగరంలోని ప్రధాన ప్రాంతంలో ఉన్న ఈ స్థలం విలువ కోట్ల రూపాయల్లో ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. పాఠశాల భవనం పక్కనే రియల్టర్ కు చెందిన స్థలం ఉండటంతో, పాఠశాల స్థలాన్ని కలుపుకుని అపార్ట్‌మెంట్ నిర్మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
పాఠశాల భవనం కూల్చివేతకు సంబంధించి నరేష్‌కుమార్ కోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తోంది. భవనం శిథిలావస్థలో ఉండి ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని, కుటుంబ సభ్యులకు ప్రాణహాని కలిగే అవకాశం ఉందని కోర్టుకు వివరించినట్లు సమాచారం.
ఈ వ్యవహారంలో అధికారులు తప్పుడు ఆధారాలు సమర్పించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

**అధికారిక ఉత్తర్వులకు ముందే కూల్చివేత?**
పాఠశాల భవనాన్ని కూల్చివేయాలంటూ కోర్టు నుంచి ఆదేశాలు వచ్చాయని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నప్పటికీ, ఆ ఉత్తర్వులు అధికారికంగా వెలువడకముందే భవనాన్ని కూల్చివేశారనే ఆరోపణలు ఉన్నాయి.2014మార్చి 20న ఉత్తర్వులు అధికారికంగా వెలువడినట్లు సమాచారం. అయితే అంతకుముందే కూల్చివేత జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. విద్యార్థి సంఘాల ఆందోళనలుపాఠశాల భవనం కూల్చివేతపై ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేపట్టాయి. పాఠశాల స్థలంలో టెంట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు తాత్కాలికంగా తరగతులు నిర్వహించరు.

**పాఠశాల స్థలాన్ని**
ఆనాటి కలెక్టర్ శ్రీనివాసరేష్, కమిషనర్ శ్రీనివాసరావు, ఆర్డీవో సంజీవరెడ్డి, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి వెళ్లి పరిశీలన చేశారు.
కమిషనర్, రియల్టర్‌పై ఫిర్యాదులుపాఠశాల కూల్చివేతకు కారణమైన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీనివాసరావు, బిల్డర్ పై విద్యార్థి సంఘాల నాయకులు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. పాఠశాల భవనాన్ని తిరిగి నిర్మించేందుకు సహకరిస్తామని, ఇందుకోసం రూ.5 లక్షలు ఇస్తామని కమిషనర్ చెప్పినట్లు సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది.అయితే పాఠశాల భవనం కూల్చివేతకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, పూర్వ విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.



కూల్చి వేత అనంతరం నాడు విద్యార్థి సంఘాల ధర్నా దృశ్యం (ఫైల్)

# నేపాల్ వరద బాధితులకు భారత్ భారీ సాయం

● రెండో విమానంలో 37.5 టన్నుల సామగ్రి

**టీ మీడియా, ఆగస్టు 27, ఢిల్లీ బ్యూరో :**
భారీ వరదలతో అతలాకుతలమైన నేపాల్?కు భారత్ ఆపన్న హస్తం అందించింది. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు అవసరమైన 37.5 టన్నుల మానవతా సహాయ సామగ్రి, మందులు, ఆహారంతో భారత వాయుసేనకు చెందిన రెండో విమానం గురువారం నేపాల్‌కు బయలుదేరింది. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.
నేపాల్ అధికారులతో భారత్ నిరంతరం సమన్వయం చేసుకుంటోందని జైశంకర్ తెలిపారు. గాలింపు, రక్షణ, సహాయక చర్యలకు అవసరమైన అన్ని విధాలా మద్దతు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బుధవారమే తొలి విడత సహాయాన్ని నేపాల్‌కు పంపింది. సుమారు 10 టన్నుల అత్యవసర సామగ్రితో భారత వాయుసేనకు చెందిన సీ-130జే హర్క్యులెస్ విమానం నేపాల్‌కు చేరుకుంది. తాజాగా రెండో విమానంలో దాదాపు 37.5 టన్నుల సామగ్రిని తరలించారు. ఇందులో మందులు, ఆహార పదార్థాలు, విపత్తు సహాయక సామగ్రి ఉన్నాయి. ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ అవసరాలను తీర్చేందుకు వీటిని వినియోగించనున్నారు. కాఠ్‌మాండులో భారత రాయబారి నవీన్ శ్రీవాస్తవ సహాయ సామగ్రిని నేపాల్ సంస్కృతి, పర్యాటక, పౌర విమానయాన మంత్రి ఖడక్ రాజ్ పౌడెల్‌కు అందజేశారు.

**నేపాల్‌కు అండగా ఉంటాం**
భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ కూడా నేపాల్?కు అన్ని విధాలా సహకరిస్తామని స్పష్టం చేసింది. పొరుగుదేశంలో సంభవించిన విపత్తు నేపథ్యంలో తక్షణ సహాయం అందించడం 'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానంలో భాగమని పేర్కొంది. ఇక భారత వాయుసేన అధికారులు సహాయ విమానాల నిర్వహణకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సీ-17 గ్లోబ్?మాస్టర్ విమానం సుమారు 30 నుంచి 40 టన్నుల సహాయ సామగ్రి, వైద్య పరికరాలు, ఎన్?డీఆర్?ఎఫ్?కు సంబంధించిన సామగ్రిని తీసుకెళ్తున్నట్లు విమాన కమాండ్ ఎల్ నాయక్ తెలిపారు. విమాన ప్రయాణ సమయం సుమారు గంటా 15 నిమిషాలు ఉంటుందని, కాఠ్‌మాండు చేరుకునేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. వాతావరణ పరిస్థితుల కారణంగా విమానం దిగలేని పరిస్థితి వస్తే.. భారత్‌లోని ప్రత్యామ్నాయ వైమానిక స్థావరాలకు మళ్లించేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

